(ప్రపంచ స్థాయి ఫోటో కవితల పోటీ కీ...)

**పట్టేయ్ తూర్పాల..!**

యుద్ధం విరామమైనట్టు అలసిపోయిన నగరం అర్ధస్వప్నాలతో నిద్రలేస్తుంది...
తల్లి లేని కోడి పిల్లలు వడ్ల గింజల కోసం దుమ్ములేపుతున్నప్పుడు...పట్టేయ్ తూర్పాల!

నిద్రని చంపేసి రాత్రిని ఉద్యోగంగా మార్చిన నగరాన్ని
ముక్కలుముక్కలుగా సూర్యుడు తెగి జారి పడే వరకు...పట్టేయ్ తూర్పాల!

లారీల్లోంచి వచ్చి కుమ్మరించిన నినాదాల్ని..
అన్నం ప్యాకెట్ల కోసం పారేసుకున్న అరుపుల్ని...విషం చిమ్మే ఈ.వి.ఎం లను...
రాజకీయ రాకాసి బల్లుల పాదముద్రలను...పట్టేయ్ తూర్పాల!

వృత్తుల్ని చంపేసిన యంత్రాల్ని...డాలర్ల కంపుతో కాలిపోతున్న కంప్యూటర్లని...
ఇకిలిస్తున్న ఈమెయిల్ ని...పట్టేయ్ తూర్పాల!

ప్రతి చేటకి ఒక యుద్ధానుభవం...గాయాల్ని స్పృశించినట్టు
దమ్ము తీసుకోకుండా దుమ్మును వేరు చేసేలా...పట్టేయ్ తూర్పాల!

బాల్యాన్ని కొరికేసిన పుస్తకాలు...పిండాల్ని నలిపేసిన పేగుల్ని...
కార్పొరేట్ కాలేజీలు ఊడ్చేసిన రెక్కల్ని...రహదార్ల మీద తెగిపడ్డ అవయవాల్ని
కరోనా కలవరంతో ఆసుపత్రి గెంటేసిన అనాథ శవాల్ని...పట్టేయ్ తూర్పాల!

కలల్లా పగిలిపోయిన ఇరానీ కప్పుల్ని...పాసిపోయిన బిర్యానీ బొక్కల్ని...
వలస కూలీల చెరుకు పిప్పిని...కసితో పట్టేయ్ తూర్పాల!

ఊడ్చిన కల్లాలన్ని మళ్ళీ చిత్తడవుతాయి...చేటను మర్లేసి తాలును తార్చేయ్.

నమ్మిన మబ్బులు మోసగిస్తాయి...ఊపిరినుకున్న గాలి కబలిస్తుంది...
కమ్ముకున్న చీకటి స్వప్నాల్ని ఉరితీస్తుంది...నగరానికి వెలుగొస్తుందంటే ఏదో భయం..!
అందుకే పట్టేయ్ తూర్పాల...ఇప్పుడు చేట కూడా బలమైన ఆయుధం...!

- కె.వి.మన్ ప్రీతమ్,
WhatsApp : 8179306464.

చిరునామా:

కె.వి.మన్ ప్రీతమ్,
S/o.కె.వి.నరేందర్,
ఇ.నెం. 7-4-264/B,
విద్యా నగర్, జగిత్యాల జిల్లా.
తెలంగాణ - 505 327.

# ధృవీకరణ పత్రం:-

'పట్టేయ్ ఊర్పుల..!', అనే కవిత నా స్వీయరచనే అని ధృవీకరిస్తున్నాను.
అనువదించి, అనుసరించి రాయలేదు అని హామీ ఇస్తున్నాను...

ఇట్లు,

(కె.వి. మన్ ప్రీతమ్)

8179 30 6464.